# External Affairs Minister meets Foreign Minister of Uzbekistan

February 25, 2021

# ఉజ్బెకిస్థాన్ విదేశాంగ మంత్రితో భేటీ అయిన విదేశీ వ్యవహారాల మంత్రి

ఫిబ్రవరి 25, 2021

ఉజ్బెకిస్థాన్ విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ అబ్దుల్ అజీజ్ కమిలోవ్ 2021 ఫిబ్రవరి 24-25 తేదీల్లో న్యూఢిల్లీలో పర్యటించారు. విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ మరియు విదేశాంగ మంత్రి కమిలోవ్ మధ్య జరిగిన సమావేశం, వివిధ ద్వైపాక్షిక, పరస్పర ప్రయోజనం కలిగిన ప్రాంతీయ మరియు ప్రపంచ అంశాలపై చర్చించేందుకు ఒక అవకాశాన్ని కల్పించింది.

భారత్ మరియు ఉజ్బెకిస్థాన్‌ల మధ్యనున్న ద్వైపాక్షిక సహకారంలో విభిన్న అంశాలపై ఇరువురు మంత్రులు చర్చించారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ షవ్కత్ మిర్జియోయేవ్‌ల మధ్య 11 డిసెంబర్ 2020న జరిగిన భారత్-ఉజ్బెకిస్థాన్ వర్చువల్ సదస్సులో తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతిని వారు సానుకూలంగా మదింపు చేశారు. ఇరు దేశాలు ఐక్య రాజ్యసమితి(యూఎన్), షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్ మరియు భారత్-మధ్య ఆసియా సంప్రదింపులు సహా ప్రాంతీయ మరియు బహుళపక్ష వేదికల్లో చురుగ్గా సహకారం అందించుకుంటున్నాయి.

ప్రాంతీయ అనుసంధానతపై తాష్కెంట్‌లో 2021 జులై 15-16 తేదీల్లో ఉజ్బెకిస్థాన్ నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సులో పాల్గొనాల్సిందిగా విదేశాంగ మంత్రి కమిలోవ్ ఆహ్వానం పలికారు.

ఆఫ్ఘనిస్థాన్‌లో నెలకొన్న పరిస్థితులపై కూడా ఇరువురు మంత్రులు చర్చించారు అలాగే ప్రాంతీయ శాంతి, స్థిరత్వం మరియు భద్రత కోసం స్థిరమైన అలాగే శాంతియుతమైన ఆఫ్ఘనిస్థాన్ యొక్క ప్రాధాన్యతను వారు నొక్కిచెప్పారు.

**న్యూఢిల్లీ**

**ఫిబ్రవరి 25, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.